www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం 11 నవంబర్ 2024
సంపుటి :06 సంచిక : 162 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
5 YEARS ANNIVERSARY CELEBRATION వెలుతురు తెలుగు దినపత్రిక 2019-2024
TELANGANA, ANDHRA PRADESH

## నారాయణ పేట్- కొడంగల్ ప్రాజెక్టు ను పూర్తి చేస్తాం

### ముఖ్యమంత్రి రేవంత్

- త్వరలోనే మక్తల్,నాగర్ కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలను పారిస్తా
- కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి 110 కోట్లు
- ఆలయ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం
- జిల్లాకు చెందిన బిడ్డా గా జిల్లా అభివృద్ధి బాధ్యత నాదే







(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 10:** నారాయణ్‌పేట్ – కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేసి త్వరలోనే మక్తల్, నాగర్‌కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలను పారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. “తెలంగాణ వచ్చి పదేళ్లవుతున్నా పాలమూరు నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు” అని అన్నారు. శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయంలో లక్ష్మీదేవి, భూదేవి అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు.అంతకు ముందు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఘాట్ రోడ్డు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు జిల్లా వలసలకు మారుపేరు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాలేదు. ప్రజా ప్రభుత్వ భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూడొద్దన్నారు. వలసల నిరోధించడానికి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి పాడి పంటలతో విలసిల్లేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయనీ సిఎం పేర్కొన్నారు. ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు. అడ్డుకోవాలని చూసే వారిని పాలమూరు జిల్లా ప్రజలు క్షమించరు. అలాంటివారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారనీ సిఎం అన్నారు. జిల్లాలో అమర్‌రాజా బ్యాటరీస్ కంపెనీలో 2

2 లో..

## “బోనస్” తప్పించుకోవడానికే
# కొనుగోళ్లలో జాప్యం

2 లో

- మీ కమీషన్ల కోసం రైతులను బలి పెడతారా?
- మిత్తీతో సహా వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తోంది
- సుతిలి తాడుసహా రవాణా ఖర్చులన్నీ భరిస్తోంది
- వడ్ల కొనడానికి మీకున్న నొప్పేంది?

కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి వడ్ల కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. బ్రోకర్ల నుండి కమీషన్లు దండుకునేందుకు రాష్ట్ర రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారని ధ్వజమెత్తారు. వడ్ల పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన మిత్తీతో సహా నొప్పి ఏందని ప్రశ్నించారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ పార్టీ ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించడంపైనా బండి సంజయ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు.



## బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

### బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వెలుతురు, హనుమకొండ, నవంబర్ 10:** బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు బలమైన వెన్నుపోటు పొడిచిందని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.బీసీ డిక్లరేషన్ ఇచ్చి సంవత్సరం పూర్తయినా ఇప్పటిదాకా ఒక్క అడుగు ముందుకు పడలేదని బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిన రేవంత్, బీసీ బిడ్డలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేయాల్సిందే, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినంకనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు.ప్రభుత్వం పైన నమ్మకం లేకనే కులగణనకు వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను రేవంత్ ఎందుకు అమలు చేయడం లేదంటూ ఇంటికి వచ్చిన ప్రభుత్వాధికారులను ప్రశ్నించాలన్నారు. ప్రభుత్వ విధానాల పైన ప్రజలకు ప్రశ్నించే హక్కు ఉంటుంది. ప్రజలను ఒప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. 60 ఏళ్ల పాటు బీసీలకు అన్యాయం

2 లో..



## కురుమూర్తి స్వామి ఆలయ మెట్ల పై పాదరక్షణలతో సిఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 10:** కురుమూర్తి స్వామి వారి దయతో తాను ముఖ్య మంత్రి

2 లో..



## ఫ్లోరోసిస్ సమస్యను సాగునీరుతో శాశ్వతంగా పరిష్కరించండి

### కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేత

- డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి

**వెలుతురు కరీంనగర్ నవంబర్ 10:** ఆదివారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ

2 లో..

## దయా బాగ్ లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన మంత్రి కిషన్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, నవంబర్ 10:** ఆదివారం నాడు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని దయాబాగ్‌లో జీ ప్లస్ వన్ కమ్యూనిటీ హాల్ ను మల్లేపల్లి లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఏమ్మెల్యేలుగా, కార్పొరేటర్లుగా మజ్లిస్ పార్టీ యే నేతృత్వం వహిస్తున్నదని.మజ్లిసేతర ప్రాంతాల్లో ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కూడా ప్రజలకు అందకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి విమర్శించారు.పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి జీహెచ్ఎంసీ సాయంతో సుమారు రూ. 78 లక్షలతో కమ్యూనిటీ హాళ్లు, ఓపెన్ జిమ్స్, బోర్ వెల్స్.. ఇలా అనేక సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేస్తున్నామని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



बीमा लोकपाल कार्यालय
Office of Insurance Ombudsman
CIO
बीमा लोकपाल परिषद
Council for Insurance Ombudsmen
(Erstwhile GBIC/ECOI)

11 నవంబర్
బీమా లోక్‌పాల్ దినోత్సవం
ఇప్పుడు మీరు మీ ఫిర్యాదును మీ ఇంటి నుండి అనుకూలంగా ఉన్నప్పుడే నమోదు చేయవచ్చును:
https://cioins.co.in/complaint/online

ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్
పరిష్కరించబడని మీ ఫిర్యాదులను వినడానికి దేశవ్యాప్తంగా 17 మంది బీమా అంబుడ్స్‌మన్ (బీమా లోక్‌పాల్) ఉన్నారు.
భారతదేశంలో పనిచేస్తున్న ప్రతీ బీమా కంపెనీ (లైఫ్, జనరల్ & హెల్త్) చక్కగా నిర్వహించబడిన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను కలిగి ఉంది. మీ బీమా పాలసీకి సంబంధించి మీ బీమా సంస్థ/బీమా బ్రోకర్‌పై మీకు ఏదైనా ఫిర్యాదు ఉంటే, ముందుగా మీ బీమా సంస్థను సంప్రదించండి. మీరు సంతృప్తి చెందకపోతే, నిష్పక్షపాతంగా మరియు ఎటువంటి ఖర్చు లేకుండా మీ ఫిర్యాదును పరిష్కరించేందుకు మీరు బీమా అంబుడ్స్‌మన్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును.

మీ ఫిర్యాదు:*
- భారతదేశంలోని బీమా కంపెనీలచే జారీ చేసే జీవిత బీమా, సాధారణ బీమా లేదా ఆరోగ్యబీమా పాలసీలకు సంబంధించినవై ఉండాలి.
- వ్యక్తిగత ఇన్సూరెన్స్ లైన్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీలు లేదా ఏకైక యాజమాన్య సంస్థలు మరియు మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు జారీ చేయబడిన పాలసీలకు సంబంధించినవై ఉండాలి.
- పాలసీదారు అతని/ఆమె లేదా అతని/ఆమె చట్టపరమైన వారసుడు లేదా అసైనీలు లేదా పాలసీలో నమోదు చేయబడిన విధంగా నామినీల ద్వారా చేయవచ్చును.
- బీమా కంపెనీచే పూర్తిగా లేదా పాక్షికంగా తిరస్కరించబడిన ఫిర్యాదుకు సంబంధించినవై తప్పనిసరిగా ఉండాలి.
- బీమా కంపెనీచే తిరస్కరించబడిన తేదీ నుండి ఒక సంవత్సరం లోగా చేయాలి.
- ఏదేని ఇతర ఫోరమ్‌లో వ్యాజ్యం ఉన్న లేదా వ్యాజ్యం ఉన్న విషయంపై ఉండకూడదు.

మరింత సమాచారం కోసం, www.cioins.co.inను దర్శించండి.
బీమా లోక్‌పాల్/కౌన్సిల్ ఫర్ ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్ (గతంలో ECOI/GBIC) ఏ బీమా పాలసీని విక్రయించడంలో ప్రత్యక్షంగా లేదా ఏ ప్రతినిధి ద్వారా పాల్గొనదు లేదా బీమా పాలసీల కోసం ఎటువంటి బోనస్ ప్రకటించదు. బీమా లోక్‌పాల్/CIO/ECOI/GBIC ఉద్యోగులుగా నటించే మోసగాళ్ళ పట్ల జాగ్రత్త వహించండి.

17 ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్(బీమా లోక్‌పాల్) కార్యాలయాల ఇ-మెయిల్ idలు దిగువ విధంగా ఉన్నాయి:-
Ahmedabad: bimalokpal.ahmedabad@cioins.co.in
Bengaluru: bimalokpal.bengaluru@cioins.co.in
Bhopal: bimalokpal.bhopal@cioins.co.in
Bhubaneswar: bimalokpal.bhubaneswar@cioins.co.in
Chandigarh: bimalokpal.chandigarh@cioins.co.in
Chennai: bimalokpal.chennai@cioins.co.in
Delhi: bimalokpal.delhi@cioins.co.in
Guwahati: bimalokpal.guwahati@cioins.co.in
Hyderabad: bimalokpal.hyderabad@cioins.co.in
Jaipur: bimalokpal.jaipur@cioins.co.in
Kochi: bimalokpal.ernakulam@cioins.co.in
Kolkata: bimalokpal.kolkata@cioins.co.in
Lucknow: bimalokpal.lucknow@cioins.co.in
Mumbai: bimalokpal.mumbai@cioins.co.in
Noida: bimalokpal.noida@cioins.co.in
Patna: bimalokpal.patna@cioins.co.in
Pune: bimalokpal.pune@cioins.co.in
QRను స్కాన్ చేయండి
ప్రజాప్రయోజనం కోసం జారీచేయబడింది
CBC 15227/15/0004/2425

(మొదటి పేజీ తరువాయి..)

## నారాయణ పేట్- కొడంగల్ ప్రాజెక్టు ను పూర్తి చేస్తాం

వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ అంగీకరించిందనీ ,ఈ ప్రాంతంలో ఏ కంపెనీలు వచ్చినా ఈ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యతప్రభుత్వానిదన్నారు. జిల్లాలో గ్రామ గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత మాది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు సిఎం జారీ చేశారు.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామన్నారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు.జిల్లా ప్రజాప్రతినిధులు . అధికారులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది

చేసిన పార్టీ కాంగ్రెస్. 60 ఏళ్లలో కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయలేని దరిద్రపు చరిత్ర కాంగ్రెస్ ది. కాంగ్రెస్ ఏడాది వైఫల్యాల పైన మేము కూడా వారోత్సవాలు నిర్వహిస్తాం. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు, హౌలా మాటలు మాట్లాడుతున్నాడు. ఎవని అయ్యా సొమ్ము అని అబద్ధాలతో ఫుల్ పేజీ యాడ్లు వేస్తున్నాడు. సరిగ్గా సంవత్సరం కింద ఇదే రోజు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీలకు అనేక హామీలు ఇచ్చింది.ఆడపిల్లల ఓట్ల కోసం బలహీన వర్గాల ఓట్ల కోసం దొంగ హామీలను ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా ?కొత్త పథకాల విషయం దేవుడెరుగు.. ఉన్న వాటిని కూడా కాంగ్రెస్ ఎత్తేసింది. వెనకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేతి వృత్తులకు చేయూతనిస్తూ బలహీన వర్గాలకు విద్య, వృత్తి లాంటి అన్ని అవకాశాల్లో ఆసరాగా నిలిచింది. పథకాలన్నింటికీ పాతర వేసిన పాపాత్ములు కాంగ్రెస్ నాయకులు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు తర్వాత బీసీల కోసం బీసీ బంధు ప్రవేశపెట్టింది.. కానీ రేవంత్ రెడ్డి రాగానే బీసీ బంధు, రైతుబంధు, దళిత బంధు ఇలా అన్ని బంద్ అయినయన్నారు. కులగణన కచ్చితంగా చేయాల్సిందే అని,కులగణన పూర్తయిన తర్వాతనే, 42% రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి ప్రధాన ప్రతిపక్షంగా బహుజన వర్గాల తరఫున ప్రభుత్వం ముందు ఉంచుతున్నాం.60 ఏళ్లలో కనీసం బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయలేదు. 60 ఏళ్ల పాటు ఎంతోమంది అడిగినా కేంద్రంలో ఒక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ ది అని కేటీఆర్ విమర్శించారు ,డిసెంబర్ 17న కేసీఆర్ గారి నాయకత్వంలో బీసీ సంఘాలతో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ని కలిసి బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రాష్ట్రంలో బీసీ సంక్షేమ శాఖ ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వంలో ఎందుకు ఉండదు అని అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి అడిగిన నాయకులు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు.60 ఏళ్లు బీసీలకు ఏమీ చేయని కాంగ్రెస్ పార్టీ చరిత్ర పైన ప్రజలకు నమ్మకం లేదని అన్నారు,అందుకే ఇంటింటికి వెళు న్న అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారాని కేటీఆర్ పేర్కొన్నారు, ఇంటికి వెళ్ళిన ప్రతి అధికారిని ఆరు గ్యారెంటీల పైన 420 హామీల పైన ప్రశ్నిస్తున్నారనీ కేటీఆర్ తెలిపారు,కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీల అమలును ప్రజలు ప్రభుత్వాధి కారులను ప్రశ్నిస్తున్నారని తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల కోసమే ఈ కార్యక్రమం కాకుంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు, కులగణనలోని ప్రశ్నలు తగ్గిస్తే బాగుంటుందన్నారు, ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి ఏడాది దాటిన అమలు చేయలేదని .42శాతం రిజర్వేషన్లు అమలు అయినంకనే ఎన్నికలు పెట్టాలని ఇంటికి వచ్చే ప్రభుత్వాధికారులను, కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### కురుమూర్తి స్వామి ఆలయ మెట్ల పై
## పాదరక్షణలతో సిఎం రేవంత్ రెడ్డి

అయ్యానని చెప్పారు.కానీ ఆయన ఆలయ ప్రాంగణంలో స్వామి వారిని దర్శించుకొని తిరిగి వచ్చే క్రమంలో స్వామి వారి ఆలయ గుడి మెట్లపై చెప్పులు వేసుకొని నడిచిన సీఎం రేవంత్ రెడ్డి ,దీనిపై పలువురు స్పందించారు. గురుమూర్తి స్వామి వారి ఆలయ ప్రాంగణంలో సిఎం పాదరక్షణలు వేసుకొని మెట్ల మీద నడవడం అది పొరపాటున జరిగిందో లేక మరియేఈతర కారణం ఏమై ఉంటుందో తెలియదు, కాగా సిఎం పక్కన ఉన్న రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు. నేతలు మాత్రం ఎవరు పాదరక్షణలు లేకుండానే ఆలయ మెట్ల పై నడవడం గమనార్హం.

## ఫ్లోరోసిస్ సమస్యను సాగునీరుతో శాశ్వతంగా పరిష్కరించండి

మంత్రివర్యులను మర్యాదపూర్వక వారి నివాసములో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో కలిసినాము. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ సమస్య గురించి మరియు శాశ్వత పరిష్కారం కొరకు త్రాగునీరుతో పాటు సాగునీరు అందించాలని దానికి కావలసిన నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయించి శివన్నగూడెం ప్రాజెక్టు, కిష్టరాయన్ పెల్లి ప్రాజెక్టు అదేవిధంగా గొట్టిముక్కుల ప్రాజెక్టులను పూర్తిచేసి డిండి ఎత్తిపోతల ద్వారా నల్గొండ జిల్లాకు మూడు లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని వివరించడం జరిగింది, ఫ్లోరోసిస్ వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న పింఛన్లను అందించాలని ఈ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం ద్వారా 1980 నుండి నత్తనడక నడుస్తున్నాయని దీనిపై తమరి దృష్టి సాధించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వారి దృష్టికి తేవడం జరిగింది మంత్రిగారు స్పందిస్తూ కచ్చితంగా కేంద్రం నుంచి రావాల్సిన వాటాను ఈ ప్రాజెక్టులకు అందే విధంగా చూస్తానని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి నిధులు కేటాయించే విధంగా చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెలుతురు పత్రిక ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్ , మహేశ్వరం వెంకటేశ్వర్లు, మారోజు వెంకటాచారి, డాక్టర్ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం, ప్రకాష్ ఇతరులు కలిసిన తదితరులు పాల్గొన్నారు.

# చక్కని అనుభూతుల మధ్య ముగిసిన సేవా ప్రదర్శిని

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:**





దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న సైనిక వీరుల సేవలు చిరస్మరణీయం అని పాట్నా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి అభిప్రాయపడ్డారు. అటువంటి సైనిక వీరులకు వందనం చేస్తూ రూపొందించిన పరమవీర్ వందనం కార్యక్రమం చక్కటి చొరవ అని ఆయన ప్రశంసించారు. హిందూ సేవ ఆధ్యాత్మిక ఫౌండేషన్ (హెచ్ ఎస్ ఎస్ ఎఫ్) మరియు ఐ ఎం సి టి ఎఫ్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా ప్రదర్శిని కార్యక్రమం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ముగిసింది. మూడు రోజుల కార్యక్రమంలో చివరి రోజున సైనిక వీరుల సేవలను గుర్తించుకుంటూ పరమవీర్ వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ విశిష్ట కార్యక్రమానికి జస్టిస్ నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. సమరసత వేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్ వక్తగా విచ్చేశారు. పరమవీర్ చక్ర అవార్డు గ్రహీత సుబేదార్ మేజర్ యోగేంద్ర సింగ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమానికి శోభ కల్పించారు. ఈ తరం యువత, విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు,, విలువల పట్ల అవగాహన కల్పించేందుకు వివిధ అంశాల పట్ల వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భారతదేశ సంప్రదాయంలో కుటుంబ విలువలు, సామాజిక చింతన ముఖ్యం అని చాటి చెప్పేందుకు వీటిని ఉద్దేశించారు. ఇటువంటి వందనం కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతకు ఆయా అంశాల పట్ల చక్కటి అవగాహన కల్పించేందుకు వీలవుతున్నది. ఆదివారం ఉదయం తల్లితండ్రుల గొప్పతనాన్ని చాటి చెప్పేలా మాత పితృ వందనం నిర్వహించారు. తల్లిదండ్రులను పూజించడం ద్వారా కుటుంబ విలువలను తెలుసుకునేందుకు వీలవుతుంది. మాతా అమృతానందమయి ట్రస్ట్ తెలంగాణ ఇన్ ఛార్జ్ స్వామిని సువిద్యామిత్ర ముఖ్యఅతిథిగా విచ్చేశారు. స్పిరిచువల్ సైంటిస్ట్ వి ఎస్ ఆర్ మూర్తి వక్త గా హాజరై చక్కటి విలువలు తెలిపేలా ప్రసంగించారు. సేవా ప్రదర్శిని కార్యక్రమంలో 180కు పైగా సేవా సంస్థలు స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. వివిధ రంగాలలో సమాజం కోసం అద్భుత సేవలు అందిస్తున్న సేవా సంస్థలు ఇక్కడ కొలువు తీరాయి. ఆయా సంస్థల సేవలు పట్ల అవగాహన కల్పించేలా ప్రదర్శనలు, కరపత్రాలు, సమాచారం అందించారు. తద్వారా కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులు, యువత మరియు సందర్శకులకు సేవా కార్యక్రమాల పట్ల చక్కటి అవగాహన కలుగుతున్నది. ఆదివారం మధ్యాహ్నం లో సామాజిక సేవ చేస్తున్న వారికి మానవీయం పేరుతో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఆయా సంస్థలు, వ్యక్తులు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఈ తరం యువతకు పరిచయం చేశారు. రాష్ట్రీయ సేవా భారతి ట్రస్టీ ఎక్కా చంద్రశేఖర్ ప్రసంగిస్తూ సేవా కార్యక్రమాల పట్ల యువతలో అభిరుచి ఏర్పడాలని అభిలషించారు. మూడు రోజులు పాటు జరిగిన సేవా ప్రదర్శిని కార్యక్రమానికి వేల సంఖ్యలో సందర్శకులు విచ్చేశారు. అనేక వందన కార్యక్రమాలు, సేవ స్టాల్స్ ని సందర్శించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్ ఎస్ ఎస్ ఎఫ్ మరియు ఐ ఎం సి టి ఎఫ్ నిర్వాహకుల్ని అభినందించారు.



### "బోనస్" తప్పించుకోవడానికే
# కొనుగోళ్లలో జాప్యం

**శంకరపట్నం వెలుతురు నవంబర్ 10:**

- ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు?
- ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి
- కాంగ్రెస్ వచ్చాక ఆలయాలను కూల్చడానికి ప్రత్యేక దళాలను దింపారా?
- గు డులపై వరుస దాడులు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్...
- శంకరపట్నంలోని కొత్తగట్టులో వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన
- రైతుల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి
- నెలరోజులుగా వడ్లు తెచ్చినా ఎవరూ కొనడం లేదని రైతుల ఆవేదన

"ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటున్నారు? 6 గ్యారంటీలు అమలు చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500 లు ఇచ్చారని విజయోత్సవాలు చేసుకుంటారా? వృద్దులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ ఇచ్చారని చేసుకుంటారా? పేదలకు ఇండ్లు ఇచ్చారని చేసుకుంటారా? దేనికోసం విజయోత్సవాలు...నమ్మించి ఓట్లేయించుకుని మోసం చేసినందుకు ప్రజా వంచన ఉత్సవాలు చేసుకోండి."అంటూ దుయ్యబట్టారు..

ఆదివారం రోజున బండి సంజయ్ కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద బీజేపీ నాయకులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. 'నేషనల్ హైవేపైన వడ్లు పోశారు? ఎన్నాళ్లయింది? వడ్లు కొంటున్నారా? బోనస్ ఇచ్చారా? కనీస మద్దతు ధర ఇస్తున్నారా? తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటున్నారా?"అని అడిగారు. నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, అడ్డికి పావుశేరు బ్రోకర్లకు అమ్ముకోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రతి ఏటా నష్టపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని పేర్కొంటూ సర్కార్ గణాంకాలతోసహా వివరిస్తూ కాంగ్రెస్ ను తూర్పారపట్టారు... ఏమన్నారంటే...

ఈ వానా కాలం సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత నెల (అక్టోబర్) ఒకటో తేదీ నుండే వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినం, అక్టోబర్ నెలలోనే 8 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పిన్రు. ఏ నెల ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనాలో కూడా యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. ఇదిగో యాక్షన్ ప్లాన్...(పేపర్ చూపించాలి). ఇంతవరకు బాగానే ఉంది...

ఆదివారం నవంబర్ 10. ప్రభుత్వ లెక్కల ప్రకారమే వడ్ల కొనుగోలు ప్రారంభమై 40 రోజులైంది. యాడ చూసినా కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రాశులుగా పోసిన్రు. అక్కడ జాగాలేక, టార్పాలిన్ కవర్లు లేక రోడ్లపై రాశులు పోసిన దృశ్యాలే కన్పిస్తున్నయ్. మరి ఈ 50 రోజుల్లో ఎన్ని వడ్లు కొన్నరు? ఎంత మంది రైతులకు డబ్బులిచ్చిన్రు? నేను చెప్పనా? ఇదిగో లెక్క...(పేపర్ చూపి). ఇవి నేను చెప్పేవి కాదని డిపార్ట్ మెంట్ లెక్కలే.

అక్టోబర్ లో 8 లక్షలు, నవంబర్ లో 33 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వడ్లు కొంటామని ప్రకటించిన్రు. ఇయాల్టికి 40 రోజులైనయ్. ఈ లెక్కన ఇయాల్టికి దాదాపు 20 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనాలే.. కానీ అందులో 20 వంతు కూడా కొనలేకపోయిన్రు. ఇదిగో లెక్క... 5వ తేదీ నాటికి 95 వేల 140 ల మెట్రిక్ టన్నుల వడ్లు మాత్రమే కొన్నరు. 220 కోట్ల 72 లక్షలు చెల్లించాల్సి ఉండగా... ఇయాల్టి వరకు 6 కోట్ల 44 లక్షలు మాత్రమే చెల్లించిన్రు. రైతులు ఇంత గోస పడుతుంటే ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు కూడా ఓపెన్ చేయలేదంటే ఏమనాలి? రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పుడు... కానీ ఇదిగో లెక్క... 6017 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసిన్రు. ఇంకా 1724 కేంద్రాలు ఇంకా ఓపెనే చేయలే.. మరి ఈ ప్రభుత్వాన్ని ఏమనాలే...?

అరే... గతేడాదితో పోలిస్తే కూడా ఈసారి చాలా తక్కువ వడ్లు కొన్నరు. గత ఏడాది ఇదే సమయానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నరు. ఈసారి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలే. అందుకే నేను పదేపదే చెబుతున్న. రైతులు, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని... పోనీ వడ్లు రాలేదా? అంటే... ఇప్పటికే 30 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వడ్లు వచ్చినయ్. రైతులంతా నెలరోజులు కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు పోసి ఎదురు చూసిన్రు. రోడ్లపైన రాశులు పోసిన్రు.. అయినా ప్రభుత్వం వడ్లు కొనకుండా అరిగోస పెట్టడంతో విసిగిపోయిన రైతులు అడ్డికి పావుశేరుకు మిల్లర్లకు అమ్ముకుంటున్నరు.



కేంద్రం వడ్లకు కనీస మద్దతు క్వింటాలకు 2 వేల 300 రూపాయలకుపైగా చెల్లిస్తోంది. వీటికి తోడు 500 రూపాయల బోనస్ అదనంగా చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ సీజన్ లో 50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లకు 500 చొప్పున 2 వేల 500 కోట్ల రూపాయలు బోనస్ చెల్లిస్తామని ప్రగల్భాలు పలికింది. కానీ ఇయాల్టి వరకు బోనస్ రూపంలో నయా పైసా కూడా రైతులకు ఇయ్యలే. బోనస్ సంగతి దేవుడెరుగు? కొనుగోళ్లు లేక విసిగిపోయిన రైతన్నలు ఇప్పటికే 20 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను మిల్లర్లకు అడ్డికి పావుశేరుకు అమ్ముకున్నరు. సగటున 2 వేల లోపే అమ్మేసిన్రు. పైగా తాలు,తరుగు పేరుతో క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు నష్టపోయిన్రు. ఈ లెక్కన ఇప్పటికే వెయ్యి కోట్లకుపైగా నష్టపోయిన్రు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల బోనస్ రాకపాయే, కనీస మద్దతు ధర రాకపాయే... పైగా తాలు, తరుగు, తేమ పేరుతో నష్టం జరిగే.. ఇగ మీరు రైతులను ఆదుకున్నదెక్కడ? సిగ్గుండాలే.. ఇదేనా రైతు ప్రభుత్వమంటే... ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే? రైతులను అరిగోసపెట్టి దోచుకోవడమేనా కాంగ్రెస్ పాలనంటే?

నేనడుగుతున్నా... మీరు రైతుల నుండి ఎన్ని వడ్లు కొంటే అన్ని పైసలు కేంద్రమే ఇస్తోంది. గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే లక్ష కోట్ల రూపాయలకు పైగా తెలంగాణకు చెల్లించింది. అంతెందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొన్న రబీ సీజన్ లో 48 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేసి రైతులకు 10 వేల 547 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తే.. అంతకంటే కేంద్రం వడ్డీతోసహా 10 వేల 549 కోట్లు చెల్లించింది. ఈ ఖరీఫ్ సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండిస్తే... బహిరంగ మార్కెట్ అవసరాలకు 40 లక్షల వడ్లు పోతే, మిగిలిన 55 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలుకు సంబంధించి పైసలన్నీ చెల్లించేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉంది. చివరకు వడ్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బయట నుండి అప్పు తీసుకుంటే... ఆ డబ్బులకు మిత్తీ కూడా కేంద్రమే వడ్డీ చెల్లిస్తోంది. అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏం మాయరోగం? ఎందుకు సకాలంలో వడ్లు కొనకుండా రైతులను అరిగోస పెడుతోంది?

సకాలంలో వడ్లు కొంటే బోనస్ ఇయ్యాలి. దానికి 2 వేల 500 కోట్లు కావాలి. ఇంతా చేస్తే మిగిలేదేమీ ఉండదు. అట్లా కాకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లను బ్రోకర్లు కొనేదాకా ఎదురు చూస్తే కోట్లకు కోట్లు కమీషన్లు దండుకోవచ్చు... బోనస్ భారం నుండి తగ్గించుకోవచ్చు... ఇదీ కాంగ్రెస్ కుట్ర. బోనస్ ఇవ్వకుండా తప్పించుకోవడానికి, కమీషన్లు దండుకోవడానికి రైతుల ప్రయోజనాలను బలి పెడుతున్నారు.

రుణమాఫీ చేస్తామంటిరి. ఇయాల్టికి కూడా ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాకపాయే. మీ దరిద్రపు పాలన వల్ల కొత్త లోన్లు రాక, బయట అప్పులు పుట్టక అరిగోస పడుతున్నరు. రైతు భరోసా ఇస్తామంటిరి. మొన్న యాసంగితోపాటు ఈ వానా కాలం పంటలకు కూడా ఎగ్గొడితిరి. రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి... గతంలో ఇచ్చే 10 వేలు కూడా ఇయ్యకుండా ఎగ్గొడితిరి. పంట నష్టపోతే పరిహారం ఇయ్యరైతిరి. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు కూడా రైతు భరోసా ఇస్తమని ఆశపెట్టి... పంగ నామాలు పెడితిరి... ఇదేనా కాంగ్రెస్ మార్క్ రైతు రాజ్యమంటే?

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు వడ్లన్నీ కొనాల్సిందే. బోనస్ చెల్లించాల్సిందే. తరుగు, తాలు, తేమ లేకుండా కొనాల్సిందే. అట్లాగే ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల గత 40 రోజులుగా తెచ్చిన వడ్లను అడ్డికి పావుశేరుకు బ్రోకర్లకు అమ్ముకుని మోసపోయిన రైతులకు పరిహారం కూడా అందించాలి.

**ఏడాది పాలనపై రాష్ట్ర ప్రభుత్వ ప్రజా విజయోత్సవాలు నిర్వహణపై అడిగిన ప్రశ్నకు....**

ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటారు? 6 గ్యారంటీలను అమలు చేశామని ప్రజా విజయోత్సవాలు చేసుకుంటారా? మహిళలకు 11 నెలల నుండి నెలనెలా రూ.2,500 ఇచ్చారని ఉత్సవాలు చేసుకుంటారా? తులం బంగారం, స్కూటీ ఇచ్చారని చేసుకుంటారా? పేదలకు ఇండ్లు కట్టించారా? వృద్దులకు పెన్షన్ ను రూ.4 వేలు చేశారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డులిచ్చారా? ఉద్యోగులకు 5 డీఏలు ఇచ్చారా? అవన్నీ ఇచ్చాక ఉత్సవాలు చేసుకోండి... ఇప్పుడు మీరు చేసుకోవాల్సింది విజయోత్సవాలు కాదు... నమ్మించి ప్రజలను మోసం చేసిందుకు 'ప్రజా వంచన' ఉత్సవాలు చేసుకోండి.

**ఆలయాల ధ్వంసంపై....**

రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మొన్ననే శంషాబాద్ హనుమాన్ ఆలయంలో నవగ్రహాలను ధ్వంసం చేశారు. ఆ ఘటన మరవక ముందే శంషాబాద్ లోనే మళ్లీ గుడిని సల్మాన్ అనేటోడు దాడి చేసిండు. వరుస ఘటనలను చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలను ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలు ఏమైనా వచ్చాయా? అనే అనుమానం కలుగుతోంది. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం చూసీ చూడనట్లు పోతోంది. కాబట్టి ఏం చేసినా పట్టించుకోరని దాడులకు తెగబడుతున్నారు. ఇది కరెక్ట్ కాదు. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన బూర నర్సయ్యగౌడ్



**వెలుతురు. తుంగతుర్తి. నవంబర్ 10:**
భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ పీఎంవీఎస్టేట్ కన్వీనర్ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు, ఆమె బాగోగులను తాత శిగ రాములు నానమ్మ చూసుకుంటున్నారు,, చిన్నతనం నుండి సర్కారు బడిలో చదివి, వైద్యురాలు కావాలనే కోరికతో నీట్ పరీక్షకు హాజరై అత్యుత్తమ ర్యాంకు సాధించి మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించింది., నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని గౌతమి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు చూసిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విద్యార్థిని గౌతమినీ కలిసి తక్షణ సాయంగా ?20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు.మరింత పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి,నువ్వు మరొకరికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు, భవిష్యత్తులో అండగా ఉంటానని బూర నర్సయ్యగౌడ్ హామీ ఇచ్చారు కష్టకాలంలో తమకి అండగా నిలిచిన భువనగిరి మాజీ ఎంపి డాఎం బూర నర్సయ్య గౌడ్ కు విద్యార్థిని గౌతమి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులుగా కందుల హనుమంతు

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10:**



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం 8.వ మండల మహాసభ శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలో, జరిగిన మహాసభల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కందుల హనుమంతు మాట్లాడుతూ, అమరుల ఆశయాల స్ఫూర్తితో, ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని, ఆయన అన్నారు. ధర్మారెడ్డి పెల్లి కాలువ కు. ఫిడర్ ఛానల్ ఏర్పాటు చేసి కొమ్మాయిగూడెం పెద్ద చెరువు రామన్నపేట వెంకట్రామయ్య చెరువు కు ఫిడరు.ఛానల్ ఏర్పాటుచేసి,చెరువు కుంటలను నింపి.రైతులను మత్స్య కార్మికులకు, జీవనాధారమైన చెరువులను నింపకుండా కింది మండలాలకు నీళ్లను తరలించడం సరికాదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గుర్తెరిగి ఫీడర్ ఛానల్ ని ఏర్పాటు చేసి, ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని, కోరారు. .అదే విధంగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని తలపెట్టిన వైఖరిని వెనక్కి తీసుకోవాలని, గత నెల 23న .జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణ పదివేల మందికి పైగా వ్యతిరేకించిన, తీరును దృష్టిలో పెట్టుకొని, పొల్యూషన్ డిపార్ట్మెంట్ పరంగా.ప్రభుత్వ పరంగా, ఎలాంటి. అనుమతులు ఇవ్వకూడదని, ప్రభుత్వ పరంగా అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ వద్దంటూ పత్రిక ప్రకటన వచ్చేంతవరకు ఉద్యమిస్తామని, వారు కోరారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ స్థాయి చెస్ పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైన ఆకుల ఆదిత్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10**
స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో, నిర్వహించిన జాతీయ స్థాయి చెస్ పోటీలకు రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన, ఆకుల వీరేష్ కుమారుడు ఆకుల ఆదిత్య అండర్ 17లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యాడు. ఈనెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కేంద్రంలో ,జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఆదిత్య మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించాడు. మధ్యప్రదేశ్ నర్మదాపురంలో, ఈనెల 17 నుంచి 21 వరకు జరగనున్న జాతీయ స్థాయి చెస్ పోటీల్లో, పాల్గొననున్నాడు. ఆదిత్య గతంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో, ఉత్తమ ప్రతిభ కనబరిచి పలు బహుమతులు అందుకున్నాడు.ప్రస్తుతం బొమ్మలరామారం మండల కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు. ఆదిత్య జాతీయ స్థాయి క్రీడా పోటీలకు, ఎంపిక కావడం పట్ల మునిపంపుల గ్రామస్తులు, బొమ్మలరామారం టిఎస్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10**
పల్లివాడ గ్రామానికి చెందిన సల్ల గంగరాజు కుమారుడు సల్ల నవీన్ వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ ఫంక్షన్ హాల్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. నాయకులు కన్నెబోయిన బలరాం, సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, జడ సంతోష్, నాంపల్లి లింగయ్య, లవణం రాము, ఎండి అజాజ్, కళ్లెం స్వామి, బొడ్డుపల్లి రాజు,శివరాత్రి కుమార్ ,ఎండి మోసబ్, వినయ్, సాయి, మత్స్యగిరి, అజయ్, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉండ్రుగొండను ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

### - ఉండ్రుగొండ లక్ష్మినర్సింహ్మస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 10**
ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయాన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తియాదవ్, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆదుర్తి రామయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం రవిచంద్రలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి రమణీయతతో వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఉండ్రుగొండ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రెండున్నరకోట్ల రూపాయలు కేటాయించారని దీంతో ఉండ్రుగొండను అభివృద్ధి చేసేందుకు నూతన అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామని త్వరలో ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. డిసెంబర్ వరకు అభివృద్ధి పనులు మొదలు పేట్టి జనవరిలో పెద్ద ఎత్తున మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి కోరుకొని అందుకు ఆలోచించే వారితో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టారని ఆయనకు ముఖ్య అనుచరుడిగా ఉన్న రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రముక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సద్దల చెరువు మినీట్యాంక్ బండ్ నిధులు కేటాయించి నూతనంగా డబుల్ బోట్లను తీసుకొచ్చామని ఇందులో పైన కింద ఒకేసారి 150మంది ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, దేవిరెడ్డి రవిందర్రెడ్డి, రాచర్ల కమలాకర్, తండు శ్రీనివాస్ గౌడ్, ఆకారపు మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన యునైటెడ్ ముస్లిం మైనార్టీ రేట్స్ ఆర్గనైజేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నజీర్



**నల్లగొండ వెలుతురు నవంబర్ 10:**
నల్గొండ పట్టణంలోని స్థానిక టీఎన్ జిఓ భవనం లో ఈరోజు ఉదయం యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా, నేషనల్ ఎడ్యుకేషన్ డే సెమినార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ కె.చాంద్ పాష అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ యేకుల రాజరావు, డాక్టర్ అన్సారీ, మసియుద్దిన్, ఖాజ ముహిత్, కొండ లలిత హాజరయ్యారు, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ పాష మాట్లాడుతూ విద్య ప్రముఖ్యత విద్య కు దూరమవుతున్న కొన్ని వర్గాలకు విద్యపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేయవలసిన అవసరం సమాజం పై ఉందన్నారు, జిల్లా అధ్యక్షుడు నజీర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను తెలుపుతూ, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, అవగాహన, కల్పించి చైతన్యవంతులను చేసే కార్యక్రమాలను ఇంకా మా సంస్థ ద్వారా చేయాడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు, మరియు ఈ కార్యక్రమం లో పాల్గొన్నటువంటి విద్యాపకులందరికీ అతిథుల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సభ్యులు రఫీ, షేక్ సద్దాం, జహంగీర్, రియాజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల ఉపాధి కై చర్యలు చేపట్టండి

### కేజీకేఏస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ.



**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 10:**
రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వీరి ఉపాధి మెరుగుపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి రమణ అన్నారు. ఆదివారం రోజున చౌటుప్పల్ కంట మహేశ్వరుడి ఆలయం వద్ద జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు, వి వెంకట నర్సయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిలో ఉపాధి మెరుగు పడాలంటే ప్రధానంగా చెట్ల పెంపకానికి భూమి ఇవ్వాలని, కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రకృతి పానీయం స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైందని దీనిని ఆధునిక పద్ధతుల ద్వారా ప్రజలకు అందజేయాలని తద్వారా గీత కార్మికుల ఉపాధి మెరుగు పడుతుందని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగిందని, బిల్డింగ్ నిర్మాణం పూర్తయిందని అందుకు సంబంధించిన మిషనరీని నిర్మాణం చేశారన్నారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు సంబంధించిన భూమి ఉన్నది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయి. దీని మిగతా పనుల కోసం తగిన బడ్జెట్ కేటాయించి టాడి కార్పొరేషన్ కు అప్పగించాలి అన్నారు. నీరా మరియు తాటి ఈత అనుబంధ ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. హైదరాబాదు నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరా ను బాటిలింగ్ చేసి పంపిణీ చేయవచ్చు. బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులను తయారుచేసి మార్కెటింగ్ చేయవచ్చు. ఫలితంగా గీత కార్మికులకి ఉపాధి కలుగుతుందని అన్నారు. బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే జోక్యం చేసుకొని పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాల్సిందిగా కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బత్తుల లక్ష్మయ్య, ఊడుగు శ్రీనివాస్, ఊడుగు మల్లేశం, కాసం వెంకటేశం, తూర్పునూరి వెంకటేశం, పాలకూర స్వామి, వర్గాల రవి, ముద్దాల రాములు, రాజపేట అశోక్, చౌగోని వెంకటేశం, తూర్పునూరు మల్లేష్, ఉ స్కాగుల రమేష్, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ లో బండారు హాస్పిటల్ కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం...

### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు..




**శేరిలింగంపల్లి నవంబర్ 10 వెలుతురు:**
వాతావరణ మార్పులు, ఆహార అలవాట్లతో చిన్న వయసులోనే గుండెకు సంబంధించిన శ్వాస కోస వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ నిపుణులైన వైద్యులను సంప్రదించి మెరుగైన చికిత్స తీసుకోవాలని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. ఆదివారం వివేకానంద నగర్ కాలనీ లోని ఏడిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బండారు కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ బండారు హాస్పిటల్ లో అనుభవజ్ఞుడైన డాక్టర్ సుశ్రుత్ కుమార్ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు. అందరికీ వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ సుశ్రుత్ కుమార్ మాట్లాడుతూ వైద్యం అత్యంత ఖరీదైన ఈ రోజుల్లో సామాన్య ధరలో వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రి ముందుకు వచ్చింది అన్నారు.



## రామన్నపేట వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ సమావేశం విజయవంతం చేయాలి

### సంఘం అధ్యక్షుడు శ్యామల సత్తయ్య వంశరాజ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 10**



రామన్నపేట మండలంలో కొమ్మయిగూడెం రోడ్డు రైల్వే గేట్ కాటమయ్య గుడి దగ్గర సోమవారం ఏర్పాటు చేసే సర్వసభ్య సమావేశానికి సంఘం లో, సభ్యులందరూ ఉదయం 11 గంటలకు సమయానికి హాజరుకావాలని, ఆదివారం పత్రికా ప్రకటనలో, తెలియజే శారు. అనంతరం వారు మాట్లాడుతూ, వంశరాజ్ కులంలోని వారు రాజకీయంగా, ఆర్థికంగా, ఉద్యోగ పరంగా చాలా వెనుక పడుతున్నారు. కానీ సంచార జాతులైన, వంశరాజ్ కులస్తులకు, రామన్నపేట మండలంలో, అధికంగా ఉన్న పట్టణ కేంద్రంలో, సమావేశానికి ప్రభుత్వం ఒక భవనం కూడా వీరికి నిర్మించలేదు. మరియు రాష్ట్ర సంచార జాతుల అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్ వంశరాజ్ నాయకత్వంలో, రామన్నపేట వంశరాజ్ సంక్షేమ సంఘం సొసైటీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వంశరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మిగతా కులస్తుల్లాగా అవకాశాలు కల్పించాలని, శ్యామల సత్తయ్య వంశరాజ్ డిమాండ్ చేశారు.

## నేను బిసిని అని చెప్పుకునే అర్హత నరేంద్ర మోదీకి కోల్పోయారు.

### - జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు నవంబర్ 10:**



దొడ్డిదారిన, దొంగ చాటున రాత్రికి రాత్రే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టి కొట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నేను బీసీ ప్రధానినీ కాబట్టే ఇతర పార్టీల వారు సహించలేక పోతున్నారనడం చాలా సిగ్గుచేటయినా విషయమని, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అయనకు నేను బీసీని అని చెప్పుకునే అర్హత లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని పోరాటాలు చేస్తుంటే పట్టించుకోని నేనూ బీసీ ప్రధానినీ అని చెప్పుకునే మోదీ ఎవరు పోరాటం చేయకున్నా మాకు రిజర్వేషన్లు కావాలని అడగకున్నా అగ్రవర్ణాలకు 10 రిజర్వేషన్లు కట్టబెట్టారని దుయ్యబట్టారు.నరేంద్ర మోదీ పేరుకే బీసీ అని ఆయన చేసే చర్యలన్నీ బీసీ వ్యతిరేక చర్యలేనని అన్నారు నిజంగా నరేంద్ర మోదీ గారు మీకు మీ బిజెపి పార్టీకి బీసీల మీద ప్రేమ ఉంటే వెంటనే బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని సవాల్ విసిరారు నిజంగా అప్పుడు మీరు బిసి ప్రధాని అంటే నమ్ముతారని అన్నారు. ఉదాహరణకు ఈ మధ్య జరిగిన టీచర్ ఉద్యోగ నియామకాల్లో నల్గొండ జిల్లాలో 843వ ర్యాంక్ వచ్చిన బీసీకి ఉద్యోగం రాలేదు,కానీ 2050వ ర్యాంకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల ఓసీకి ఉద్యోగం వచ్చింది.రాష్ట్రంలోని అన్ని జిల్లాలోనూ ఇదే పరిస్థితి.ఇవి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల బీసీలకు జరిగిన అన్యాయానికి కొన్నిఉదాహరణలు మాత్రమే.

## తెలంగాణ ఉద్యమకారుడికి గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ పరామర్శ



**కేసముద్రం వెలుతురు నవంబర్ 10:**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామం వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక జాతీయ భావం గల ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కు ఇటీవల అపెండిక్స్ సర్జరీ కావడంతో వైద్యం అనంతరం విషయం తెలిసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితితులను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఎస్ జి ఎఫ్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ద

## సదర్ సమ్మేళనంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు...



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో తాలూకా గొల్ల కురుమ యాదవ సంఘం వారి ఆహ్వానం మేరకు సదర్ సమ్మేళనానికి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పి ఏ సి ఎస్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, రాజ రమేష్ యాదవ్,
బి ఆర్ ఎస్ నాయకులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు వారికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. దున్నపోతుల విన్యాసాలను వీక్షించిన అనంతరం వారు మాట్లాడుతూ పశుసంపాదతో పాటు వాటి సంరక్షణకై గొల్ల కురుమ యాదవ సోదరులు ఎంతో కష్టపడుతారని, ఈ సదర్ సంబరాలతో ప్రపంచవ్యాప్తంగా మన తెలంగాణ పాడిపశువులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేస్తూ సదర్ నిర్వాహకులు పాండు, మల్లు, పవన్ తదితరులను అభినందించారు.

# సంపాదకీయం..

## 47 కోసం పక్కా ప్లానింగ్

కేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం.. తాజాగా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పలు రాష్ట్రాల్లో రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంపుకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 60 వేల కిలో మీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. విజన్ – 2047 అమల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుల్లో ఏపీతో పాటుగా తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది. పలు నూతన ప్రాజెక్టులను ప్రకటించారుఇందులో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది.కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 2047లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ?తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనున్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోంది.ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాల పైన కసరత్తు పూర్తి చేసారు. అయితే, అధికారికంగా ఈ ప్రాజెక్టుల రూట్ మ్యాప్ తో పాటుగా భూ సేకరణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులకు సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తం గా దాదాపు 60 వేల కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం కు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతో పాటుగా భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికల పైన కసరత్తు కొనసాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలనేది కేంద్రం లక్ష్యంగా ఉంది. తెలంగాణ లో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదే విధంగా నాగపూర్ – హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్– విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేసారు.అదేవిధంగా నాగపూర్ ?హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్?విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ ?బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్?కటక్?విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్?65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్?కాకినాడ? రామేశ్వరం?విజయవాడ? గుంటూరు? ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట?మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

## ఘనంగా సింగాపురం మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



**శంకర్పల్లి వెలుతురు నవంబర్ 10**
మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖర, ధ్వజ, విగ్రహ మరియు బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మరియు ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెల్లవారుజామున వేద పారాయణం నర్తన్యాసము ధనిష్ట నక్షత్ర వృశ్చిక లగ్న పుష్కరామ శుభ ముహూర్తమున పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారిచే కరకములములచే యంత్ర ప్రతిష్ట తదుపరి మూర్తుల ప్రతిష్ట నిర్వహించడం జరిగింది. తర్వాత కలాన్యాసము శాంతి పౌష్టిక హోమాలు ప్రతిష్టాంగ హోమాలు దృక్టలి నేత్రో మిలనము మహా పూజ పూర్ణాహుతి అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ కళ్యాణ అనంతరం వేద ఆశీర్వచనం రిత్విక్ సన్మానములు తీర్థ ప్రసాద వినియోగం మరియు మహాప్రసాద సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సకుటుంబ సపరివార సమేతంగా మరియు బంధుమిత్రుల సమక్షంలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.



## సమగ్ర జనగణన పేరు చెప్పి ప్రజల వ్యక్తిగత సమగ్ర సర్వే చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రఘు గౌడ్ బొంగు**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 10:**
ప్రజల సమాచారం అంతా తీసుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ఒక కుటుంబములో సభ్యులు ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు ఎంత జీతం, ఎంత ఐటీ కడుతున్నారు, ఏమీ వ్యాపారం, ఎంత ఆదాయం, ఏ రాజకీయ పార్టీ, ఏమి భాధ్యత, ప్రజా ప్రతినిది నా, అయితే ఏమి పదవి చేసిండు, లేదా చేస్తుండు, ఇంకా. ఇవన్నీ సమాచారం ప్రభుత్వానికి ఎందుకు...? ఇదంతా కాల యాపన చేసి ప్రజల దృష్టిని దారి మళ్లించి దోచుకోవడం కోసం చేసే ప్రయత్నమే కానీ ప్రజలకు మేలు చేసే ఒక్క ఆలోచన కాంగ్రెసు ప్రభుత్వానికి లేదు. నిజంగా చిత్త శుద్ధి ఉంటే ప్రజల కు పథకాలు అమలు చేసే ఉద్దేశం ఉంటే ఆరు గ్యారెంటీ ల మాట మూ ట కట్టారా..? రుణమాఫీ చెప్పారు పూర్తి న్యాయం చేయలేదు, రైతు బంధు కు ముందు చూపు లేదు, మాటలతో మరిపిస్తున్న కాంగ్రెస్, రేషన్ కార్డ్ లకు మోక్షం లేదు, మహిళకి 2500– కు దారి లేదు, పింఛన్ల



పెంపు కి ధైర్యం లేదు, ఇంకేమి న్యాయం చేస్తారు మీరు. ప్రజా పాలన కాగితాలు కాకులకి అమ్మేశారు. ఇవన్నీ వదిలేసి మూసి పేరు మీద రాజకీయ నడిపిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్. దీనివల్ల మళ్ళీ ఐదేండ్లు కాలయాపన చేయడం దోచుకోవడం, దాచుకోవడమే, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు. కుల గణనకు ఇంత సమాచారం అవసరం లేదనేది తెలంగాణ ప్రజల ఆవేదన, ఆలోచన. సర్వే పేరుతో ప్రజా ధనం వృదా చేయొద్దని ప్రజలు కోరుతున్నారు ప్రజల పై ప్రేమ ఉంటే ఇచ్చిన హామీలు నెరవేర్చండి మళ్ళీ మీకే అధికారం ఇస్తారు మసిబుసి మభ్యపెట్టి, మాయ చేయాలని చూస్తే నిజాం కే ఎదురొడ్డిన జనం ఈ ప్రభుత్వాన్ని వదులుకోలేరా..? రేవంత్ రెడ్డి గారికి కలిసి వచ్చిన అదృష్టం కసితో పనిచేస్తే ప్రజల మనిషి వి కాదంటే కాల రాత్రి చేస్తారు. కాబట్టి సమగ్ర జనగననకి ఇంత సమాచారం, ఇంత మంది సమయం , డబ్బు అవసరం లేదని తెలంగాణ ప్రజల ఆలోచన అందుకే వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించడం లేదు కాబట్టి సర్కార్ ఆలోచించాలి.

## బీసీల చైతన్యం కోసం త్వరలో పాదయాత్ర

### బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి వెలుతురు నవంబర్ 10:**
బీసీల చైతన్యం కోసం త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు. ఆదివారం వనపర్తి పట్టణం లోని నాగయ్య రెసిడెన్సీలో బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాచాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం హర్షణీయమని, ప్రతి ఒక్కరూ కుల గణనకు సహరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం బీసీలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు రాహుల్ గాంధీ గారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కృషి చేస్తుంటే...మరోవైపు కొంతమంది నాయకులు మాత్రం బీసీలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో బీసీలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో చేపట్టబోయే పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు, రూట్ మ్యాపుపై చర్చించేందుకు అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రాఘవేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల వెంకటేష్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎబిజె సత్యం సాగర్, ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం, సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, యాపర్ల మాజీ ఎంపీటీసీ, విక్రమ్ గౌడ్, వై–శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి కుమార్ యాదవ్, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ నాయుడు, యాదవ సంఘం జిల్లా నాయకులు పరుశు రాం యాదవ్ గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, సూగురు శ్రీనివాస్ గౌడ్, మేఘనాథ్ గౌడ్ ,మత్స్య సంఘం జిల్లా నాయకులు గువ్వల చెన్నయ్య, శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## మాల్కాజ్ గిరి కలెక్టరేట్ లో నేటి ప్రజా వాణి కార్యక్రమం రద్దు

**- కలెక్టర్ గౌతమ్**



**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 10:**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి , రాజకీయ, మరియు కుల సర్వే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో జిల్లా యంత్రాంగం మరియు జిల్లా అధికారులు సర్వేలో విధులు నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించవలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలందరూ గమనించాలని కలెక్టర్ కోరారు.

## జయ భేరి కాలనీ లో కుటుంబ సర్వే ను పరిశీలించిన అదనపు కలెక్టర్



**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 10:**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గండి మైసమ్మ మండలంలోని జయభేరి కాలనీలో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను ఆదివారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు.

## సమగ్ర కుటుంబ సర్వే కు అందరు సహకరించాలి

**- కలెక్టర్ గౌతమ్**



**వెలుతురు. మేడ్చల్ మల్కాజ్ గిరి. నవంబర్ 10:**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యులు సర్వే నిర్వహిస్తున్న అధికారులకు సహకరించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు కోరారు ఆదివారం నిజాంపేట్ బాచుపల్లి లో నిర్వహిస్తున్న సర్వేను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లకు నిర్దేశిత ప్రొఫార్మాల నమోదు లను కోడింగ్ ను అత్యంత జాగరుకతతో నింపాలని, ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలలో ప్రత్యేకించి కోడింగ్ ను సూపర్ వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని జల్లా కలెక్టర్ గౌతం పోట్రు అన్నారు. ఇంటింటి సమగ్ర సర్వేలో ఎన్యుమరే టర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవిధంగా ప్రొఫార్మాలను నింపుతున్నారని ఎన్యుమరేటర్లు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లు పూరించిన ప్రొఫార్మాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మాలలో నిర్దేశించిన చోట పుస్తకంలో ఇచ్చిన విధంగా కోడింగ్ లను నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. తప్పులు జరుగకుండా జాగ్రత్తగా ప్రొఫార్మాలను పూరించాలని ఎన్యుమరేటర్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట కార్పొరేటర్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ షాబిర్ అలీ ఎమ్మార్వో పూల్ సింగ్ నోడల్ ఆఫీసర్ ఇందిరా సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరి గూడ లో సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వెలుతురు. రంగారెడ్డిజిల్లా. నవంబర్ 10:**
రంగారెడ్డి జిల్లాలో హౌస్ లిఫ్టింగ్ సర్వేను అన్ని మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని, అదే ఉత్సాహంతో సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్తున్నామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు.ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5 వేల 376 ఎన్యూమరేషన్ బ్లాక్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎన్యూమరేటర్లను నియమించి సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎన్యూమరేటర్ల కొరత ఏర్పడకుండా, ఇంకా కొంత మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరం ఉన్న చోట ఎనిమిరేటర్లగా పంపటానికి సిబ్బందిని స్పేర్ గా ఉంచామని కలెక్టర్ తెలిపారు. ఆదివారం అయినప్పటికీ



సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో సర్వే ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు. కుటుంబ పెద్ద తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డులను అధికారులు వచ్చినప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని, అదే విధంగా గ్రామ పెద్దలు, యువకులు ఈ సర్వేకు సహకరించి తోడ్పాటు అందించాలని కోరారు. సమగ్ర సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందించి వారికి ఏ అవసరం ఉంటుందో తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేకు సహకరించాలని ఎలాంటి అపోహలకు తావివ్వకూడదని అన్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే 15 రోజుల్లో పూర్తవుతుందని, ఆ తదుపరి పది రోజులలో సమగ్ర కుటుంబ సర్వే డేటాను ఎంట్రీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచి పెట్టవద్దని అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాల సేకరణ చేయాలని కలెక్టర్ ఎన్యుమరేటర్లను ఆదేశించారు ముందుగా రెండు కుటుంబాల్లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు సలహాలు ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీత, సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారం ఘన సన్మానం



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ .10:**
ఆల్ ఇండియా అంబేద్కర్,యువజన సంఘం,రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్, గోదావరి వాణి, దినపత్రిక ఎడిటర్, బొంకూరి మధును,కరీంనగర్, సుడా, శాతవాహన అర్బన్, డెవలప్మెంట్ సొసైటీ, చైర్మన్, కోమటిరెడ్డి, వెంకటరెడ్డి, కరీంనగర్, మున్సిపల్ కార్పొరేషన్, మాజీ చైర్మన్, సర్దార్, రవీందర్ సింగ్,లు,శాలువాతో ఘనంగా సన్మానించారు, జనసేన పత్రిక వార్షికోత్సవం సందర్భంగా, వివిధ రంగాలలో కృషి చేస్తున్నవారిని గుర్తించి ఆదివారం, కరీంనగర్, జిల్లా కేంద్రంలో నిటీఎన్జీవో భవన్లో, సత్కరించారు, దళితబహుజన ఒక అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని, కృషి చేస్తున్న బొంకూరి మధుకు, డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ సేవా రత్నపురస్కారం అందచేసి శాలువాతో సన్మానించి పురస్కారం సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## క్షత్రియ రాజ్ పుత్ సభలోపాల్గొన్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్

ఎమ్మెల్యే,మక్కన్ సింగ్ ని ఘనంగా సన్మానించిన క్షత్రియ రాజ్ పుత్ సంఘం



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ .10:**
హైదరాబాద్ లో రాజ్ పుత్ సంఘం వారు ఏర్పాటుచేసిన ఆత్మీయసమ్మేళన సభలోఆదివారం, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాట్లాడుతూప్రతి సంవత్సరం దసరా,దీపావళిపండుగలసందర్భంగా క్షత్రియ రాజ్ పుత్ వారు ఈ సభనుఏర్పాటు చేయడంజరుగుతుంది ఇందులోభాగంగా నన్నుఆహ్వానించిన వారికి కృతజ్ఞతలు , తెలంగాణ లో క్షత్రియ రాజ్ పుత్ సంఘం వారికి ప్రభుత్వం పక్షాన ఎలాంటి సౌకర్యాలు, అవసరాలు ఉన్న నాకు తెలియజేయండి ఎమ్మెల్యే,తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్షత్రియ రాజ్ పుత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఓసిపి-3 మెయిన్ స్టోర్ ను సందర్శించిన డైరెక్టర్ ఇ&ఎం, ఆపరేషన్స్. సత్యనారాయణ,,



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్. 9**
రామగుండం-2 ఏరియాలోనిఓసిపి-3 మెయిన్,స్టోర్ ను ఆదివారం,డైరెక్టర్ ఇ &ఎం, ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు,ఆకస్మిత తనిఖీచేసినారు. యంత్రాలువాటి మెటీరియలకు సంబంధించిన పరికరాలను వాటికిసంబంధించిన రికార్డులను పరిశీలించినారు. యంత్రాలకు సంబంధించిన మెటీరియల్ను సరియైనప్రదేశాల్లో భద్రపరచాలని సూచనలు ఇవ్వడం జరిగినది.

## కిడ్నీ బాధితులకి 43 వేల రూపాయలను అందజేసిన ఖని సింగరేణి స్టేడియం వాకర్స్ బృందం.



**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ 10:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గోదావరిఖని పట్టణంలోని సింగరేణి జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రభాత నడక, వ్యాయామం చేయడానికి నిత్యం వందలాది మంది వస్తూ ఉంటారు. అందులో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సింగరేణి అధికారులు, కార్మికులు, క్రీడాకారులు, పోలీస్ లు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, యువకులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా గ్రౌండ్ కు వచ్చే వాకర్స్ అందరిని కలిపి వాకర్స్ అసోసియేషన్ గా ఏర్పడ్డారు. తమలో ఎవరికైనా ఏ ఆపద వస్తే ఆర్థికంగా ఆదుకోవడానికి వారు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారు. అంతేకాకుండా పట్టణంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే ఆదుకోవాలని తలంపుతో ఇప్పటికే వారు పలు సేవా కార్యక్రమాలను చేశారు. అందులో భాగంగా గోదావరిఖని పట్టణంలో వస్త్ర దుకాణంలో గుమాస్తగా పనిచేస్తున్న శశి ప్రసాద్ అనే అతడు అనారోగ్యం పాలయ్యాడు. అతని రెండు కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ చేయించుకుంటున్నాడు. దీనమైన పరిస్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న వాకర్స్ అందరూ కలిసి నగదు జమ చేసి ఆదివారం అందించారు. దాదాపు 43 వేల రూపాయలను శశి ప్రసాద్ కుటుంబానికి అందజేశారు. వాకర్స్ చేస్తున్న సమాజ సేవను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు.

## 26 నుండి భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మగౌరవ సభలు

నవంబర్ 26 నుండి, డిసెంబర్ 6 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వరకు,

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,

రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్,,



**గోదావరిఖని,వెలుతురు, నవంబర్ 10:**
ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,రామగుండం మున్సిపల్, కార్పొరేషన్ కమిటీ తెలంగాణ అంబేద్కర్,భవన నిర్మాణకమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ,ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్, లో,కమిటీ సభ్యుల సమావేశం జరిగింది , ఈ సందర్భంగా, సీనియర్ జర్నలిస్టు, ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్, లు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్, నిరంతరం శ్రమించి భారత రాజ్యాంగం రాయడం వల్లేఈరోజుదేశంలోని సకలజనులకు దిక్సూచి అయిందన్నారు, బాబాసాహెబ్ డాక్టర్, బి.ఆర్అంబేద్కర్, రాసిన రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26 నుండి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పరమపదించిన డిసెంబర్ 6 వరకు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో, రామగుండంమున్సిపల్ కార్పొరేషన్లో పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు వెల్లడించారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణఅంబేద్కర్ భవననిర్మాణకమిటీ చారిటబుల్, ట్రస్ట్ ఆధ్వర్యంలోచేపట్టే పదిరోజుల కార్యక్రమాలలో, సింగరేణి ఎస్సీ ఎస్టీ,ఎంప్లాయిస్,వెల్ఫేర్, అసోసియేషన్, సింగరేణిఎస్సీ ఎస్టీ ఉద్యోగులసంక్షేమ సంఘంతోపాటు కలిసివచ్చే దళిత సంఘాలు, బీసీ అణగారిన,వర్గాలు ఇతర కులాల వారితో కలిసిసమిష్టిగాభారత రాజ్యాంగంఆమోదం, ఆత్మగౌరవసభలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా వారు పిలుపునిచ్చారు తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణకమిటీ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, తెలంగాణ అంబేద్కర్,భవన నిర్మాణ కమిటీ, చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ , జిల్లా కన్వీనర్లు,జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చందాల రికవరీ పై ఉన్న చిత్తశుద్ధి - ఆదాయ పన్ను రాయితీ ప్లేడే, పీహెచ్డీ ల మీద ఉండదా

- మంద నరసింహారావు సీఐటీయు

**శ్రీరాంపూర్, వెలుతురు, నవంబర్ 10:**
సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘం గా గెలిచి పది నెలలు అయిపోయిన కూడా కార్మికుల సమస్యలు ఇచ్చిన హామీల మీద ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల కార్మికులలో అసంతృప్తి మొదలైందని కోల్ ఇండియాలో 2011 లో పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రాయితీ అగ్రిమెంట్ జరిగిందని అప్పటినుండి కోలిండియా వ్యాప్తంగా కార్మికులందరికీ రాయితీ కల్పిస్తున్నారని సింగరేణి లో అధికారులు కూడా వారి అగ్రిమెంట్ ప్రకారం గా రాయితీ తీసుకుంటున్నారని ఇట్టి అగ్రిమెంట్ కోల్ ఇండియాలో జరిగినప్పుడు 2011 లో సింగరేణిలో గుర్తింపు సంఘం ఇప్పుడున్న ఏఐటీయూసీ యే ఉందని గత ఎన్నికలలో కూడా ఆదాయ పన్ను రాయితీ కల్పిస్తామని చెప్పుకొని గెలిచారని, స్ట్రక్చర్ మీటింగ్ లతో సంబంధం లేకుండా 2021లో టీబీజీకేస్ గుర్తింపు సంఘం గా ఉన్నప్పుడు ప్లేడే మరియు పీహెచ్డీ మీద ఆంక్షలు పెట్టారని అట్టి ఆంక్షలు ఎత్తివేయడం కొరకు ఇప్పుడు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ స్ట్రక్చర్ మీటింగ్ అనే సాకు చెప్తున్నారు అని యాజమాన్యంతో మంచి సానుకూలత ఉంది కాబట్టే గుడి పేరు మీద చందాలు వసూలు చేశారని ఇట్టి సానుకూలతను కార్మికుల కొరకు ఉపయోగిస్తే బాగుంటుందని ఇప్పటికైనా కార్మికుల కోసం ఆలోచించి వెంటనే ప్లేడే పిహెచ్డి ల పైన ఆంక్షలు ను ఎత్తివేసి, స్ట్రక్చర్ మీటింగులు ఏర్పాటు చేసి ఇతర అలవెన్స్ ( ఫిరెక్స్ పై ) ఆదాయ పన్ను రాయితీ మరియు కార్మికులకు ఇచ్చిన హామీలపై కృషి చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డబ్ల్యూజెఐ రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శిగా బెజ్జంకి నరేష్

**పెద్దపల్లి జిల్లా వెలుతురు నవంబర్ 10:**
వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ) రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బెజ్జంకి నరేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా జర్నలిజంలో తనదైన ముద్రవేసుకుంటూ, జాతీయవాద ఆలోచనలతో జర్నలిస్టుల సమస్యలను, సంక్షేమాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడంలో నరేష్ కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. జర్నలిస్టులకు మరిన్ని సేవలు అందించి, డబ్ల్యూజేఐని బలోపేతం చేయడంలో ముఖ్యం భూమిక వహించాలని నరేశును కోరారు. జాతీయవాద ఆలోచన విధానం గల జర్నలిస్టులను ఏకం చేసి, బలమైన సంఘంగా డబ్ల్యూజెఐ ఆవిర్భవించబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ సంఘాలకు చెందిన అనేకమంది జర్నలిస్టులు నాయకులు డబ్ల్యూజేఐ లోకి రాబోతున్నారని శ్రీనివాస్ తెలిపారు. అనంతరం నూతన రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్, రావికంటి శ్రీనివాస్, అక్రెడిటేషన్ సమస్యల పరిష్కార కమిటీ రాష్ట్ర కన్వీనర్ తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్టు రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో గప్పాలు కొట్టాడు - హరీశ్ రావు

ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి అమలు చేయడంలేదన్న హరీశ్ రావు

రైతులు రోడ్డు ఎక్కకుండా చూడాలన్న బీఆర్ఎస్ సీనియర్ నేత

రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 10:**
తెలంగాణలో హామీలను అటకెక్కించిన రేవంత్ రెడ్డి మహారాష్ట్ర వెళ్లి అబద్ధాలు చెబుతున్నాడని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో వరి మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొంటున్నట్టు రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో గప్పాలు కొట్టాడని వెల్లడించారు. "రైతుల నుంచి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడం, మద్దతు ధరకు రూ.500 బోనస్ ఇవ్వడం అంటే... మభ్యపెట్టి అబద్ధాలు చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి అధికారంలోకి రావడం కాదు రేవంత్ రెడ్డి గారూ! పౌరసరఫరాల శాఖ మంత్రి సొంత జిల్లా మిర్యాలగూడలో నడిరోడ్డెక్కి ఆందోళన చేస్తున్న రైతన్న దీనస్థితిని పట్టించుకోండి ముఖ్యమంత్రి గారూ...! రైతులు రోడ్డు ఎక్కకుండా, ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి" అంటూ హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## 50 డివిజన్లో ఇంటింటి కుటుంబ సర్వే ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, అరుణశ్రీ,



**గోదావరిఖని, వెలుతురు,నవంబర్,10**
రామగుండం మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలోని,50 వ డివిజన్,లక్ష్మీ నగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్,స్థానిక సంస్థలు, రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ, పరిశీలించారు.

## కులగణన,లో ఎస్సీలకు అన్యాయం జరగొద్దు,,

కులగరణ,సర్వేలో అసలైనఎస్సీలను గుర్తించాలి,,

డాక్టర్,బి.ఆర్ అంబేద్కర్ జాతీయ, ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సతీష్ మహారాజ్,,

**గోదావరిఖని, వెలుతురు, నవంబర్ .10**



తెలంగాణ రాష్ట్రము లోజరుగుతున్న కులగణన పై పలు అంశాలపై ఎస్సీ రిజర్వేషన్, పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగన విషయసి కులాలనుండి క్రైస్తవులుగా, ముస్లిం లుగామతం మారినప్పట్టికి,కారు అక్రమంగాఎస్సీ, రిజర్వేషన్,ను అనుభవిస్తున్నారు. ఇదిభారత రాజ్యాంగం ఎస్సీ,లకుకల్పించిన హక్కులను,భారత రాజ్యాంగం(1950 రాష్ట్రపతి ఉత్వరుల ప్రకారంఎస్సీ మతం మారితేవారు,బిసి.సి అవుతారు.ను కూని చేసినట్లే అవుతుంది. కావునఇటువంటి విషయాలపట్ల జాగురతతో,వాస్తవ విషయాలురాబట్టే విధంగాకలు గణన చేస్తున్నఅధికారులకు స్పష్టమైన మార్గదర్శ కాలు ఇవ్వాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి మిమ్మల్ని డిమాండ్ చేస్తుంది. ఏదైనాతప్పుడు సమాచారం సేకరించి ఎస్సీ,లయొక్క హక్కులనుకాలరాస్తే జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందనిఎస్సీ, రిజర్వేషన్,పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు భూషిప్పక సంతోష్ మహారాజ్ ప్రభుత్వం,కు సూచించారు.

## సమగ్ర కుటుంబ సర్వే లో అధికారులతో కలిపి పాల్గొన్న కార్పొరేటర్



**వెలుతురు, హిమాయత్ నగర్, నవంబర్ 10:**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగరణ సర్వే ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్ లో కొనసాగింది. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ ప్రధమ మహిళ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ ,నోడల్ ఆఫీసర్ డాక్టర్ వనజ , సూపర్వైజర్ విజయలక్ష్మి , సంతోష్ కుమార్ సూపర్వైజర్, కార్తీక్ సూపర్వైజర్, రూట్ ఆఫీసర్ లోకేష్, తో కలిసి సర్వే చేయడం జరిగింది, సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలు విద్యార్హతలు సర్వే కి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సర్వే సందర్భంగా బస్తీలలో ఎదుర్కొంటున్న సమస్యలను కార్పొరేటర్ కు తెలియజేశారు ,ప్రజలకు దీని మీద స్పష్టమైన అవగాహన కల్పించాలని ప్రజలందరూ కూడా ఈ సర్వేలో పాలుపంచుకొని అధికారులకు సహకరించాలని మహాలక్ష్మి రామన్ గౌడ్ సూచించారు.

## దళిత బంధు పథకం స్థానంలో కాంగ్రెస్ తెస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం ఏమైంది..?

గత ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నుండి ప్రారంభించిన దళిత బంధు పథకం నేడు నియోజకవర్గంలో నీరుగారిపోతుంది..

హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితులకు దళిత బంధు పథకం అందని ద్రాక్షగా మారింది..

బిఆర్ఎస్ ప్రభుత్వంఅధికారంలో ఉన్నప్పుడు కౌశిక్ రెడ్డి దళిత బంధు పథకాన్ని అర్హులైన వారికి ఎందుకు ఇప్పించలే..? ఆనాడు ఎందుకు కొట్లాడలే .? నియోజకవర్గ దళిత ప్రజలు ఆయనకు ఇప్పుడే గుర్తుకు వచ్చారా..?

కాంగ్రెస్, బిఆర్ఎస్ లు దళితుల జీవితాలతోచెలగాటమాడుతున్నాయి..

కాంగ్రెస్ పార్టీకి దళితులపై చిత్తశుద్ధి ఉంటే రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే ఇవ్వాలి.

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..



**హుజురాబాద్ వెలుతురు నవంబర్ 10:**
గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకం సక్రమంగా అమలు చేయలేకపోయిందని, నేడు దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం తీసుకువస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన కాంగ్రెస్ నేడు దాని ఊసెత్తడం లేదని, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు దళితుల జీవితాలతో చెలగాటమాడుతూ, ద్రోహం చేశాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పైలట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించిన దళిత బంధు పథకం నేటికీ నియోజకవర్గంలోని అర్హులైన దళితులకు అందని పరిస్థితికి కారణం ఎవరు ..? ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాడు ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం ద్వారా అర్హులైన వారిలో రెండో విడత మొత్తాన్ని ఆనాడు ఎందుకు ఇప్పించలేదని ఆయన ప్రశ్నించారు. నేడు ఎమ్మెల్యేగా ఉన్న కౌశిక్ రెడ్డి రాజకీయాల కోసం దళిత బంధు పథకం అమలు చేయాలని మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యంగా షెడ్యూల్ కులాల కమ్యూనిటీకి చెందిన కుటుంబాల అభివృద్ధి కోసం హుజురాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా ఇక్కడి ప్రాంతం నుండే పైలెట్ ప్రాజెక్టు కింద గత ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చిందన్నారు, ఈ పథకం కింద అర్హులైన ఎస్సీ కుటుంబాలు సొంత వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పదిలక్షల ఆర్థిక సహాయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా నామమాత్రం అందించి చేతులు దులుపుకుందన్నారు. నియోజకవర్గం లో పథకానికి అర్హులైన వేలాదిమంది నేడు అధికారుల చుట్టూ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న వారిని పట్టించుకోకుండా నియోజకవర్గ వ్యాప్తంగా పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం హుజరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు పథకం దళిత ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయాస్తాన్ని తీసుకువస్తామని హామీలు గుప్పించిందే తప్ప, ఆచరణలో చేసిందేమీ లేదన్నారు. కనీసం ఇటీవల కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ పథకం ప్రస్తావనలేదని, దళిత బంధు పథకానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. దళిత బంధు పథకానికి మంగళం పాడటంతో పాటు అంబేద్కర్ అభయ హస్తాన్ని కాంగ్రెస్ సర్కార్ అటుకెక్కించిందని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దళిత ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే హుజురాబాద్ నుండి ప్రారంభమైన దళిత బంధు పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని నియోజకవర్గం నుండి ప్రారంభించి అర్హులైన దళితులందరికీ అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు , జిల్లా అధికార ప్రతినిధి జేల్లా సుధాకర్, కౌన్సిలర్లు పైళ్ల వెంకట్ రెడ్డి, నల్ల సుమన్, మాసాడి ముత్యం రావు తదితరులు పాల్గన్నారు.

## వైభవంగా శెట్టిబలిజ కార్తీకమాస వనభోజన మహోత్సవం..

### ప్రత్యేక పూజలు చేసిన దొడ్ల రామకృష్ణ గౌడ్



**కూకట్ పల్లి నవంబర్ 10 వెలుతురు:**

అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ కట్ట మైసమ్మ గుడి వద్ద ఎల్లమ్మబండ శెట్టిబలిజ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శెట్టిబలిజ కార్తీకమాస వనభోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ కార్తీక మాసంలో అందరూ వనబోజనాలు ఏర్పాటు చేసుకుని భక్తి భావంతో పూజలు చేస్తూ, ఉసిరి చెట్టునీడన భోజనం చేయడం మన సంప్రదాయం అని గుర్తుచేశారు. బిజీ లైఫ్ లోనుండి బయటకు వచ్చి చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబసభ్యులు, స్నేహితులు అందరూ కలిసి ఆడుతూ పాడుతూ రోజంతా ఆనందంగా గడపడం మంచి విషయం అని అన్నారు. కార్యక్రమంలో జగదీష్, లక్ష్మణ్ ముదిరాజ్, రామకృష్ణ, బి.శ్రీనివాస్, సత్యనారాయణ, సోమ శేకర్, రమణ, సతీష్, నాగబాబు, శ్రీనివాసరావు, మూర్తి, శ్రీను, శ్రీహరి, పెరిశెట్టి, డి.శ్రీనివాసు, దినేష్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి పనులు చేస్తాం -కార్పొరేటర్



**వెలుతురు. హయత్ నగర్, నవంబర్ 10:**

ఆదివారం నాడు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముస్లిం నాయకులతో కలిసి ముస్లిం స్మశానవాటిక ను పరిశీలించారు, ముఖ్యంగా స్మశానవాటిక లో బోర్ లేకపోవడంతో అంతక్రియలకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారని,అలాగే సరిపడా లైటింగ్ వ్యవస్థ లేకపోవడంతో రాత్రిపూట ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కరెంట్ మీటర్ మరియు ధ్వంసం అయిన ప్రహారీ గోడ స్థానంలో నూతన ప్రహారీ నీ నిర్మించాలని ముస్లిం లు కార్పొరేటర్ ను కోరగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి అవసరమైన అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి సాధ్యమైనంత తొందరగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గతంలో హామీ ఇచ్చిన విధంగా స్మశానవాటిక లో ఏర్పాటు చేసిన నూతన హై మాక్స్ లైటింగ్ ను కార్పొరేటర్ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రఫిక్ .సల్మాన్ .అమీర్ , బాసిత్ , రెహ్మాన్ , నయిమ్ , ఆజాం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఐమాక్స్ స్తంభాన్ని ఢీకొన్న కారు



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, నవంబర్ 10:**

ఆది వారం నాడు విజయ వాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో కార్ అదుపు తప్పి ఐమాక్స్ లైట్ స్తంభానికి తగిలి ధ్వసం అయ్యింది. ఈ ప్రమాద వివరాల ప్రకారం జాతీయ రహదారిపై రోడ్డు డివైడేర్ మధ్య లో నున్న ఐమాక్స్ లైట్ విద్యుత్ స్తంభాన్ని కార్ బలంగా ఢీకొట్టడంతో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా పెను ప్రమాదం తప్పడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం జాతీయ రహదారి అబ్దుల్లా పూర్ మెట్-రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద జరిగింది. హయత్ నగర్ నుంచి విజయ వాడ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనపై అబ్దుల్లా పూర్ మెట్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈనెల 12 న యాచారంలో జాబ్ మేళా

**వెలుతురు, రంగారెడ్డిజిల్లా, నవంబర్ 10:**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నిరుద్యోగ యువతీ,యువకులకు ఈనెల 12 న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నందివనపర్తి గ్రామంలోని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆవరణలో ప్రముఖ ఎలక్ట్రానిక్ మానుఫాక్షరింగ్ కంపెనీ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 18 నుండి 28 సంవత్సరాల లోపు వారు జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

మెగా జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ స్థలం: జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ నంది వనపర్తి, యాచారం మండలం లో జరుగుతుందని .ఇంటర్వ్యూ డ్రైవ్ 12-11-2024 సమయం: ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు ఉంటుందన్నారు. హొదా: టెక్నికల్ అసోసియేట్ వయస్సు 18 నుండి 28 వరకు పని ప్రదేశం: తుక్కుగూడ కొంగర కలాన్,అర్హత: 10వ & ఇంటర్, ఐటీఐ & గ్రాడ్యుయేషన్ జీతం: 15,000/- ఉచిత పికప్ & డ్రాప్ & 2 సార్లు ఉచిత ఆహారం,ఆసక్తి గల అభ్యర్థులు ఈ కింది నంబర్లకు కాల్ చేసీ సమాచారని పొందవచ్చు అని 919506650666,౦91 90329 98806 ఆసక్తి గల అభ్యర్థులు మంగళవారం సమయానికి ఇంటర్వ్యూకు హాజరుకావాలంటూ అవసరమైన పత్రాలు: ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, 10వ మెమో, 3 పాస్‌ఫోటోలు, రెజ్యూమ్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

# కార్పొరేటర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలి..

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

**కూకట్ పల్లి నవంబర్ 10 వెలుతురు:**



కార్పొరేటర్లు అందరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా ఉండాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని కార్పొరేటర్లతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్లోని సమస్యలను, జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. కార్పొరేటర్లు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా నిధులు ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని నిధులు కేటాయించి ఆ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ఎండగట్టాలని ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు ,సభియ గౌసుద్దిన్, మందడి శ్రీనివాసరావు , మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ,మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్లను తరలిస్తున్న కంటైనర్లో చెలరేగిన మంటలు

## 8 టాటా నెక్సన్ కార్లు పూర్తిగా దగ్ధం..

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ శివారులోని బై పాస్ వద్ద కార్ల కంటైనర్ కాలిపోయిన సంఘటన లో కంటైనర్ తో పాటు 8 టాటా నెక్సన్ కార్లు పూర్తిగా కాలిపోయాయి. మహారాష్ట్ర లోని ముంబై నుండి హైదరాబాద్ వెళ్తున్న కంటైనర్ లో ఇంజిన్ లో మంటలు చెలరేగడం తో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమయానికి ఫైర్ ఇంజన్ లు అన్ని ఒక్కసారిగా రాకపోవడం తో మంటలు అర్పడం లో 5ఫైర్





ఇంజిన్ లు ఎంత ప్రయత్నించినా అదుపు చేయలేకపోవడం తో కంటైనర్, కార్లు పూర్తిగా తగులబడి పోయాయి. ముంబాయి హైదరాబాద్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా రాకపోకలు స్తంభించాయి. ప్రమాదంలో అగ్నికిలాలు ఎగిసిపడి కార్లలోని సామాగ్రి గాల్లోకి భారీ శబ్దాలతో ఎగిరి పడాయి. కంటైనర్ డ్రైవర్ కు ఈ ప్రమాదంలో స్వల్పంగా కాలటంతో అతనిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## నేడు న్యాల్కల్ మండల కేంద్రంలో సదర్ కార్యక్రమం

### - విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బీజేపీ మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం లోని అన్ని గ్రామాలలో గొల్ల కుర్మ కుల బంధువులకు, వివిధ పార్టీ నాయకులకు, యువజన సంఘం నాయకులకు కలిసి నేడు జరగనున్న సదర్ కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నేడు సాయంత్రం 6:00ల కు న్యాల్కల్ మండల కేంద్రంలో జరిగే సదర్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలనీ నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్, మాజీ సర్పంచ్ జంట్గొండ మారుతీ యాదవ్, మల్లేష్ గంగ్వర్,పాండు యాదవ్, నాగప్ప లు ఉన్నారు.

## టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎకగ్రీవంగా ఎన్నికైన సంజీవ్ కుమార్ గౌడ్, విట్టల్..



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 10:**

2024-25 సంవత్సరానికి సంబంధించి జహీరాబాద్ మండల టిపిటిఎఫ్ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ఎవరు కూడా పోటీకి ముందుకు రాకపోవడంతో మండల నూతన టిపిటీఎఫ్ అధ్యక్షుడిగా సంజీవ్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా విట్టల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిషత్తులో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అంకిత భావంతో సేవ చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్య అంశంగా పని చేసి వారి నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. ఎన్నికైన కమిటీ వివరాలు క్రింది విదంగా ఉన్నాయి. మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా విట్టల్, ఉపాధ్యక్షులుగా సురేష్ బాబు, విజయలక్ష్మి, నీలకంఠ శర్మ, అరుణ్ కుమార్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, నాగరాజు, విజయ రమేష్ రెడ్డి ను ఎన్నుకోవడం జరిగింది. జహీరాబాద్ మండల టిపిటిఎఫ్ అధ్యక్షుడీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంజీవ్ కుమార్ గౌడ్ ను టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి అభినందిస్తూ భవిషత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిపిటిఎఫ్ కౌన్సిలర్లు సోమశేకర్, నాగేశ్వర్, జీవన్ రావు, సంజీవయ్య, భాస్కర్, జిల్లా కార్యదర్శి నర్సింలు, షేక్ ఈర్షద్, సీనియర్ ఉపాధ్యాయ మాసపత్రిక మాజీ ఎడిటర్ రామచందర్ భీంవంశీ తదితరులు పాల్గొన్నారు.

## యలక రత్తమ్మ మృతికి నివాళులర్పించిన జర్నలిస్టులు



**వెలుతురు న్యూస్ సూర్యాపేట:**

సూర్యాపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ యలక రామిరెడ్డి తల్లిగారు, టిఆర్ఎస్ నాయకులు యలక హరీష్ రెడ్డి నాయనమ్మ యలక రత్తమ్మ గారు ఇటీవల మరణించారు. యలక రత్తమ్మ గారి దశదిన కార్యక్రమం ఆదివారం సూర్యపేట నియోజకవర్గ తిమ్మాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దశదిన కార్యక్రమానికి హాజరై యలక రత్తమ్మ గారి చిత్రపటానికి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని, ఎలక రామిరెడ్డి తోపాటు వారి సోదరులు యలక వీరారెడ్డి, యలక శ్రీనివాస్ రెడ్డి తదితరులను పరామర్శించిన జర్నలిస్టులు డాక్టర్ కృష్ణ బంటు, దేవరశెట్టి వేణుమాధవ్, పిడికిలి మల్లేష్ యాదవ్(హైదరాబాద్), గన్నోజు హరినాథ్, బీఆర్ఎస్ నాయకులు రంగినేని ఉపేందర్ రావు తదితరులు.

## కానిస్టేబుల్ హరీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం గా 2,55,5,00/- అందించిన 2012 బ్యాచ్ కానిస్టేబుల్స్



**వెలుతురు న్యూస్ సూర్యాపేట నవంబర్ 10**

కొన్ని రోజుల క్రితం అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా, విధులు నిర్వహిస్తున్న హరీష్, స్వస్థలం, పసునూరు, తుంగతుర్తి మండలం, హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది. హరీష్ బ్యాచ్ మేట్స్ అయిన 2012 కానిస్టేబుల్స్ మిత్రులు అందరూ కలిసి తమ వంతు ఆర్థిక సహాయంగా హరీష్, కుటుంబానికి ఈరోజు సూర్యాపేటలో, 2,55,500/- రూపాయలు, వారికి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ,ఎల్లయ్య, అభిషేక్ ,శ్రీను, అమృత్, జనార్ధన్, సతీష్, అశోక్ ,బాపనయ్య, నారాయణరెడ్డి, ప్రవీణ్ ,రషీద్, తదితరులు పాల్గొన్నారు

## విమానాశ్రయంలో ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికిన విజయ్ రాథోడ్




**వెలుతురు న్యూస్ కల్వకుర్తి నియోజకవర్గం నవంబర్ 10**

కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది, ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ కు చేరుకోగా శంషాబాద్ ఎయిర్ పార్ట్ లో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఘన స్వాగతం పలికారు. ఈ నెల 4వ.తేదీన ఆయన విదేశీ పర్యటన ప్రారంభమైంది 6 రోజుల పాటు లండన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి ఎమ్మెల్యే గారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జగన్.రమేష్. శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఫోన్ కు స్పందన

**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 10 :**



నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల శివారులోని మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ లో గత కొన్ని రోజులుగా ఆర్వో ప్లాంట్ పని చేయక పోవడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదివారం బీసీ వెల్ఫేర్ సెక్రటరీ సైదులుకి ఫోన్ చేసి ఆర్వో ప్లాంట్ పని చేయట్లేదనే విషయం తెలియజేసి త్వరతగిన రిపేర్ చేయించి స్టూడెంట్స్ కు మినరల్ వాటర్ అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పడంతో వెంటనే స్పందించిన సెక్రెటరీ ఆర్వో ప్లాంట్ రిపేర్ సంబంధించి శాంక్షన్ లెటర్ ను సంబంధిత ఆర్సిఓ కు పంపినట్లు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీను తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలి

### న్యాయవాది మోహీద్ పటేల్ .






**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 10 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల నల్లవాగు గురుకుల పాఠశాలలో నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ మంథాని ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం తదితర చట్టాలపై న్యాయవాది మోహీద్ పటేల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్యాంక్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 10 :**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్ నీ ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరగింది ఆదర్శ్ కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటరమణ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, తాహెర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, రమేష్ చౌహాన్, సద్దాం కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్, ముంతాజ్ సెట్,జైపాల్ రెడ్డి, గౌస్ చిస్తి,కొంగరి దిలీప్ రెడ్డి ఎన్ ఎస్ యు ఎల్ నియోజకవర్గ అధ్యక్షులు,రాజు,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

